# నేడు డయల్ యువర్ కమిషనరు



**గుంటూరు కార్పొరేషన్,మార్చి 9,ప్రభాతవార్త :** కృష్ణాగుంటూరు పట్టభద్రుల ఎన్నికల కోడ్ వలన నిలిచిన పిజిఆర్ఎస్ ని తిరిగి ప్రారంభిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేది సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (08632224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం ఖిఖిప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికఖిఖి (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామన్నారు.

అమరావతి వార్త

## అంగరంగ వైభవంగా నేతివెంకన్న స్వామి

# కళ్యాణోత్సవం

**రాజుపాలెం, మార్చి 9 ప్రభాతవార్త :** మండలంలోని దేవరంపాడులో వేంచేసియున్న పల్నాడు కలియుగదైవమైన నేతి వెంకన్నస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసరావుపేట పార్లమెంట్సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు నేతి వెంకన్నస్వామిని దర్శించుకున్నారు. ముందుగా వేద పండితులు పూర్ణకుంభంతో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవ రాయలుకు స్వాగతం పలికారు. ఎం.పి.శ్రీకృష్ణదేవరాయలు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి స్వామివారిని



దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎం.పి.శ్రీకృష్ణదేవ రాయలు మాట్లాడుతూ పల్నాడు కలియుగదైవమైన నేతి వెంకన్నస్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, రానున్న రోజుల్లో గుడి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ముందుగా రెండవ శనివారం కావడంతో జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శనానికి వచ్చి తమ మొక్కులను చెల్లించుకున్నారు. నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా గుడి మెట్ల మార్గంలో టెంట్లు వేసి భక్తులకు వాటర్ అందించారు. క్యూలైన్‌లో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఫ్యాన్లు బిగించడం జరిగింది. తిరునాళ్ళకు వచ్చిన భక్తులకు అన్నదాన కార ్యక్రమం నిర్వహించారు.

# ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి చర్యలు

- -గుంటూరుకు100 ఎలక్ట్రికల్ బస్సులు
- -కేంద్ర సహకారంతో త్వరలో కేటాయింపు
- -గుంటూరు బస్టాండ్ కు మహర్థశ
- -వెల్లడించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- - కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానితో కలిసి ఎమ్మెల్యే బస్టాండ్ పరిశీలన

**గుంటూరు తూర్పు,మార్చి9,ప్రభాతవార్త :** ప్రజారవాణా వ్యవస్థ బలోపేతం చేసేందుకు గాను ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు బస్టాండ్ ను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో



కలిసి ఎమ్మెల్యే నసీర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో గుంటూరు బస్టాండ్ కు కొత్త రూపు తీసుకురాబోతున్నా మని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి పట్టణానికి 100 ఎలక్ట్రిక్ బస్సు లు కేటాయించబోతుం దని, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహ కారంతో గుంటూరును కూడా ఇందులో చేర్చారని



వెల్లడించారు. దీంతో వంద ఎలక్ట్రికల్ బస్సు లు గుంటూరు జిల్లాకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.వీటిని పీపీపీ పద్ధతిలో తీసుకురాను న్నామని చెప్పారు. దీని కోసం బస్టాండ్ ఆవరణలో ఐదెకరాల స్థలాన్ని పరిశీలిస్తున్నా మని, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణతో చర్చించామని వెల్లడించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలోని ప్రయాణికులతో మాట్లాడి సమస్యలనుఅడిగితెలుసుకున్నారు. మరుగ ుదొడ్లు, స్టాల్ నిర్వహణ వంటి అంశాలపై ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. పేదల ప్రజా రవాణాను వినియోగించే బస్టాండ్ కు మహర్దశ తీసుకొస్తాని తెలిపారు. అనంతరం కార్గో పార్శిల్ కేంద్రాలను పరిశీలించి ప్రజలను సమస్యలు అడిగారు. ప్రజల అవసరాల మేరకు మరి కొన్ని కౌంటర్లు పెంచాలని సిబ్బందికి సూచించారు.

# యాలి వాహనంపై దర్శనమిచ్చిన నరసింహుడు



**మంగళగిరి,మార్చి9,ప్రభాతవార్త :** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన ఆదివారం స్వామివారు యాలివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి రంగు రంగు పూలమాలలు, విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా అలంకరించారు. ఆవిద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు దివి అనంతపద్మనాభచార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. వ్యాళీ వాహనమే యాలి వాహనం అంటారన్నారు. క్రూరమైన ఏనుగు మావటిని హింసించడానికి సిద్ధపడితే దాన్ని హింసించడానికి పులి సిద్ధపడిందన్నారు. హింసించే స్వభావం గల క్రూరులను శిక్షించి, సాధువులను రక్షించగలనని తెలియజేయడానికే యాలి వాహనోత్సవం జరుగుతుందన్నారు. యాలివాహన రూఢూడైన స్వామిని దర్శిస్తే దుర్మార్గుల వలన భయం నశిస్తుందన్నారు. గ్రామోత్సవం తొలుత దేవస్థానం నాలుగు మాడవీధులలో నిర్వహించి, అనంతరం మెయిన్ బజార్ మీదుగా మిద్దె సెంటర్ కు సాగింది. విచిత్ర వేషధారణలు, బాణాసంచా పేలుళ్లు, మేళతాళాలు, కనక తప్పట్లు మధ్య ఉత్సవం నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివార్లను దర్శించుకుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవానికి మంగళగిరి కి చెందిన స్వర్గీయ మురికిపూడి మాధవరావు ధర్మపత్ని పుష్పవేణి కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.

# నేటి నుండి ప్రజాఫిర్యాదుల స్వీకరణ



**గుంటూరు,మార్చి 9,ప్రభాతవార్త :** ప్రజల నుండి పిర్యాదులను స్వీక రించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నేట ినుండి (10.03.2025) మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదివారం తెలియజేశారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలుఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి విగ్రహాల పునఃప్రతిష్టలో పాల్గొన్న మంత్రి అనగాని

**రేపల్లె(నిజాంపట్నం), మార్చి 9, ప్రభాతవార్తః** హిందువులు ఏ శుభ కార్యక్రమం చేపట్టినా ముందుగా శ్రీ విఘ్నేశ్వరస్వామి పూజ చేయుటం ఆనవాయితీ అని, పట్టణంలోని శ్రీ సిద్ది



వినాయకస్వామి ఆలయం పునః నిర్మించుకుని స్వామివార్లను పునః ప్రతిష్ట చేయటం అనందదాయకమని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం పెద్ద కూరగాయల మార్కెట్ సమీపంలో పునఃనిర్మించిన ఆలయంలో శ్రీ సిద్ది విఘ్నేశ్వరస్వామి వార్ల విగ్రహాలను పునః ప్రతిష్టించారు. ధ్వజ స్థంభ ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు. రోజూ కొంత సమయం దైవ ప్రార్థనలో గడపాలని అపుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. పట్టణ ప్రజలను శ్రీ సిద్ది విఘ్నేశ్వరస్వామి చల్లగా చూడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రామలక్ష్మీ, కృష్ణా పశ్చిమడెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ఆలయ కమిటీ ఛైర్మన్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : మంత్రి అనగాని

**రేపల్లె(నిజాంపట్నం), మార్చి 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ చదువుకుని విద్యావంతులు అయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని



రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్య ఎంతోముఖ్యమైనదన్నారు. ప్రతి ఒక్కరూ సాంకేతిక విద్య నేర్చుకోవాలన్నారు. సాంకేతిక విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, సాంకేతిక విద్య నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా బ్రతకవచ్చని ఆయన సూచించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నదన్నారు. కళాశాలలో విద్యార్థులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఒకే ఆవరణలో ఉన్నతవిద్య, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల ఉండటం ఆనందదాయకమని విద్యార్థులు వేరే ప్రాంతాలకు వెళ ్ళకుండా ఇక్కడే చదువుకోవచ్చన్నారు. రేపల్లె పరిసర ప్రాంత విద్యార్థులే కాకుండా దూర ప్రాంత విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాల ఎంతో ఉపయో ాకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు అవసరైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రామలక్ష్మీ, కృష్ణా పశ్చిమడెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, ఛైర్‌పర్సన్ కట్టా మంగ, తెదేపా, కూటమి నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోసవీడులో మెగా మెడికల్ క్యాంపు

**తిరువూరు, మార్చి 9, ప్రభాతవార్త :** గంపలగూడెం మండలం గోసవీడు గ్రామంలో మాజీ సర్పంచ్ కొత్త రజని ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండలం గ్రామాల్లో అనేక ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి ఉచిత మెగా క్యాంపుల్లో గుండె నరాల బలహీనత చిన్నపిల్లలకు సంబంధిత వ్యాధుల నుంచి పలు వైద్యులచే టెస్టులను



నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయవాడ అను హాస్పిటల్ ప్రముఖ డాక్టర్లు పాల్గొని ఉచితంగా రోగులకు ఆరోగ్యసేవలందించారు. ఇలాంటి వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు ప్రజలు కొత్త రజనిపై ప్రశంసల వర్షం కురిపించారు.

# 12 నుండి వత్సవాయమ్మ తిరుణాళ్ళ

**వత్సవాయి మార్చి 9 ప్రభాతవార్త :** వత్సవాయి చుట్టుపక్కల గ్రామాలు ఆరాధ్య దేవత అయిన వత్సవాయమ్మ తల్లి తిరునాళ్లు ఈ నెల 12 వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగనున్నాయి.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త:** చిలకలూరిపేట, నాదెండ్ల మండలాలకు చెందిన 14మందికి రూ37,14,870 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పంపిణీ చేశారు. ఆదివారం ప్రత్తిపాటి నివాసంలో జరిగిన కార్యక్ర మంలో ఈ చెక్కులను ప్రత్తిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంముఖ్యమంత్రి సహాయ



నిధిని పూర్తిగా నిలిపివేయడంతో లక్షలాదిమంది పేదప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. సకాలంలో నాణ్యమైన వైద్యం అందక మరణాలు సంభవించినా గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి గురించి పట్టించుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తోట రాజారమేష్, టిడిపి చిలకలూరిపేట మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, నాదెండ్ల మండలం టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లిపరలో అంగరంగ వైభవంగా స్వామి వారి

# బ్రహ్మోత్సవాలు

**కొల్లిపర,మార్చి 9 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగ ంగా ఆదివారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు.ఉదయం 7 గంటలకు స్వామి వార్లకు నిత్యహోమము,బలిహరణ వంటి కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు.అనంతరం స్వామి వార్లను హనుమంత వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు.రాత్రి 7.30 గంటలకు ఎదురుకోలోత్సవము వంటి కార్యక్ర మాలు నిర్వహించారు.భక్తులు ఈ కార్యక్రమాలు చూసేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.ఆ తరువాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయటం జరిగింది .భజన సమాజం వారు ఆలయంలో రాత్రి



పొద్దుపోయే వరకు భజనలు చేసారు.ఆలయం విద్యుత్‌దీపాలతో దగదగ మెరిసింది.కార్యక్ర మంలో పండితులు బ్రహ్మశ్రీ ములుకుట్ల విశ్వనాధశర్మ,అర్చకులుపరాశరం రామాచార్యులు, పోగుల రామలింగేశ్వశర్మ, చిలుకూరు వెంకటేశ్వరశర్మ,కలువకొల్లు వీర భద్రయ్య, సీతారామాచార్యులు,నాగరాజు శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదల పాలిట పెన్నిధి

**-ఎమ్మెల్యే జూలకంటి**

**వెల్దుర్తి, మార్చి 9 ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి పేదల పాలిట పెన్నిధని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వెల్దుర్తిలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ



పరిధిలోని 42 మంది లబ్ధిదారులకు రూ.58 లక్షల 71 వేల నగదు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలోఓ ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయనిధులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచితంగా కృత్రిమ అవయవాలు అందజేత

**విజయవాడ, మార్చి 9, ప్రభాతవార్త :** శ్రీ భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి, ది ఛేంజింగ్ చారిటీ, హాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ వన్‌టౌన్ సివిరెడ్డి చారిటీ ట్రస్ట్‌లో వికలాంగులకు జైపూర్ కృత్రిమ కాళ్ళు, చేతులు పంపిణీ చేశారు. అలాగే సుమారు 500మంది రక్తదానం అనంతరం మణిపాల్ హాస్పిటల్లో గుండె సంబంధిత వైద్య పరిక్షలు నిర్వహించారు. అదే క్రమంలో సేవలు మరింత విస్తరింపజేస్తామని హాసి ఫౌండేషన్ సభ్యులు అనుజ్, అగర్వాల్, చిరగ్ జైన్, క్రిష్ జైన్, సరస్ జైన్, హర్ష తోషనివాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపి ఎస్ఆర్ఎం, కార్నెజీమెలన్ మధ్య అవగాహన

**-కృత్రిమ మేధ అభివృద్ధి,విజ్ఞానాత్మక బోధనలో పరస్పర సహకారం**

**మంగళగిరి,మార్చి 9,ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కార్నెజీమెలన్ యూనివర్సిటీ (యుఎస్ఏ) ఏపిఎస్ఆర్ఎం యూనివర్సిటీల మధ్య విజ్ఞానాత్మక విద్యాబోధన,సంయుక్త పరిశోధనలతో కూడిన అవగాహన కుదిరింది.కార్నెజీ మెలన్ యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్‌కు విశ్వవ్యాప్తంగా కృత్రిమ మేధ,మెషిన్ లెర్నింగ్ పరిశోధనల్లో ఎంతో పేరుంది. ఇలాంటి ప్రతిష్టాత్మక యూనివరిసటీ సహకారాన్ని పొందడం అవసరమని భావించిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యాబోధన,పరిశోధనరంగాల్లో సమగ్రమైన



అవగాహన కుదుర్చుకుంది.దీనివల్ల కార్నెజీ మెలన్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీ,పరిశోధకులతో నేరుగా కలసి పనిచేసే అవకాశం ఎస్ఆర్ఎంకు లభిస్తుంది.ఏపి ఎస్ఆర్ఎం పరిశోధనా సామర ్థ్యలను మరింత మెరుగు పర్చుకోవడానికి ఈ అవగాహన దోహదపడుతుందని ఎస్ఆర్ఎం ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ పేర్కొన్నారు.ఈ సహకారం ఎస్ఆర్ఎంలో అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌లను స్థాపించడానికి కూడా మార్గం సుగమం చేస్తుందన్నారు.ఎస్ఆర్ఎం వరి ్సటీకి చెందిన టీచింగ్ ఫ్యాకల్టీ,రీసెర్చ్ స్కాలర్లు,కార్నెజీమెలన్‌లోని కృత్రిమ మేధకు చెందిన కీలక కోరు ్సలను అధ్యాయనం చేసే అవకాశం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.కార్నె ్నజీమెలన్ యూనివర్సిటీ సహకారం కృత్రిమమేధ విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునే క్రమంలో కీలక మైలురాయిగా మారుతుందని వైస్‌చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా పేర్కొన్నారు.

# ఉపాధిహామీ పనులపై ప్రత్యేక శిక్షణ

**- పాల్గొన్న ఐఏఎస్ అధికారి కృష్ణతేజ, ఎంపి, ఎమ్మెల్యే**

**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** పట్టణంలోని టౌన్‌హాల్లోఆదివారం జిల్లా స్థాయి ఉపాధిహామీ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయి తీరాజ్‌శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ హాజరయ్యారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కార్యక్రమంలో పాల్గొని మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తుం దన్నారు. ఈ పథకంలో ప్రతి వేతనదారులకు రూ.300లు ఖచ్చితంగా అందేలా చూడాల న్నారు. ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పన ప్రభుత్వ లక్ష్యమన్నారు. సరాసరి పనిదినాల కల్పన అమలయ్యేలా అధికారులు చూడాలన్నారు.క్షేత్ర సహాయ కులు, మేట్‌లు తమ విధులను నిబంధనల మేరకు నిర్వహిం చాలన్నారు. అదే విధంగా మేట్‌లు తమ బాధ్యతల ను విస్మరించవద్దన్నారు. అర్హులై న ప్రతి ఒక్కరికీ జాబ్‌కార్డులు అందజేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఉపాధికల్పన పథకానికి సంబంధించి పనుల ఎంపిక గ్రామాల అభివృద్ధికి దోహదపడేలా ఉండాలన్నారు. ముఖ్యంగా పనుల ఎంపిక ప్రయార్టీలో జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. కంపోస్ట్ పిట్స్ పునరుద్ధరణ చేయాలన్నారు. వ్యర్థాలతో సంపద దృష్టిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నా రు. అదే విధంగా కెనాల్ లైన్ ప్లాంటేషన్ ఏర్పాట్ల జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ సిబ్బంది అందరూ జిల్లాను ప్రగతిపథంలో నడిపించాలని ఐఏఎస్ అధికారి కృష్ణతేజ సూచనలు చేశారు. ఎం.పి. లావు శ్రీకృష్ణ దేవ రాయలు మాట్లాడుతూ పల్నాడు జిల్లా అభివృద్ధిలో ఉపాధిహామీ పథకం కీలక మైంద న్నారు. అమలులో కీలకపాత్రను క్షేత్రస్థాయిలో సిబ్బంది పోషించాలని సూచిం చారు. ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవింద్‌బాబు మాట్లాడు తూ వ్యర్థాల నుండి సంపద సృష్టి కార ్యక్రమాన్ని అధి కారులు, సిబ్బంది కూటమి నాయకులతో కలిసి చేయాలని సూచించారు. తప్పకుండా తమవైపుగా సహాయ సహకా రాలను అందజేస్తామని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అధి కారులు షణ్ముకకుమార్, శివ ప్రసాద్, లింగంమూర్తి, నరసరావుపేట, గురజాల, సత్తెనపల్లి, వినుకొండ క్లస్టర్ అధికారులు పాల్గొన్నారు.

# కాపు భవన నిర్మాణానికి శ్రీకారం

**- పాల్గొన్న ఎంపి లావు, ఎమ్మెల్యే అరవింద్‌బాబు, కూటమి నాయకులు**

**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** పట్టణంలోని సత్తెనపల్లిరోడ్డులో నూతనంగా నిర్మించనున్న శ్రీకృష్ణదేవ రాయ కాపు భవన్ శంఖుస్థాపన కార్యక్రమం ఆదివారం జరిగింది.



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు - సుధా రాజేశ్వరి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవ రాయలు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ ముఖ్య అతిథులుగా హాజయ్యారు. కార్యక్ర మానికి కాపు భవన్ అధ్యక్షులు పోతుల శంకర్, సెక్రటరీ అల్లంశెట్టి మోహన్‌రావు, కాపు యువత నాయకులు ఏలూరి ప్రసాద్, దాసరి రాజా మాస్టారు, రంగిశెట్టి రామకృష్ణ, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ వ్యక్తిగతంగా తమ అమూల్య నర్సింగ్ హోమ్ తరపున రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అదే విధంగా బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ రూ.లక్ష విరాళాన్ని అందజేయడం సంతోషమన్నారు. కాపు సంఘీయులు ఎన్నో ఏళ్ళుగా ఈ కార్యక్రమం కోసం వేచి చూస్తున్నారని తెలిపారు. ఖచ్చితంగా మంచి భవనాన్ని నిర్మించుకునేందుకు అందరి సహకారం అవసరమన్నారు. భవన నిర్మాణానికి పూర్తిగా తన సహకారం అందిస్తాన న్నారు. ఏడాదిలోపే భవనాన్ని పూర్తి చేసే బాధ్యత వ్యక్తిగతంగా తానే స్వీకరిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హామీ ఇచ్చారు. అదే విధంగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవ రాయలు, జనసేన నాయకులు సయ్యద్ జిలానీ మాట్లాడుతూ తమ సహకారాన్ని భవన నిర్మాణంలో అందిస్తామన్నారు.

## వీనుల విందుగా విద్వాన్ కోరిడే సుధీర్‌శర్మ (ఆస్ట్రేలియా)శాస్త్రీయ సంగీత కచేరి

**గుంటూరు కల్చరల్,మార్చి 9,ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ప్రముఖ సంగీత విద్వాంసులు కోరిడే సుధీర్‌శర్మ శాస్త్రీయ సంగీత కచేరి వీనుల విందుగా జరిగింది.వీరికి వయోలిన్ పై ఎస్.జనార్ధన్,చెన్నై,మృదంగం పై పి.జయభాస్కర్ హైదరాబాద్, ఘటంపై ఎం.చంద్రకాంత్,హైద్రాబాద్ చక్కటి వాయిద్య సహకారం అందించారు.కచేరిని ప్రారంబిస్తూ శ్రీత్యాగరాజ స్వామి,అనేక వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు ఉపాధ్యక్షులు గిరిజాశంకర్ కళాకారులను సత్కరించారు.

# కోటప్పకొండలో ఐఏఎస్ అధికారి, ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు

**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామిని రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అర్చకులు, ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి మహిమను, కోటప్పకొండ క్షేత్ర విశిష్టతను తెలియజేశారు. ఐఏఎస్ అధికారి కృష్ణతేజకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోటప్పకొండలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వివరించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే అరవింద్‌బాబు వివరించారు. స్వామివారి శేషవస్త్రాన్ని, తీర్థ ప్రసాదాలను అర్చకులు ఐఏఎస్ అధికారి కృష్ణతేజకు అందజేశారు. అదే విధంగా కొత్తపాలెం నుండి కోటప్పకొండ వరకు నూతనంగా నిర్మిస్తున్న రోడ్డును పరిశీలించారు. రహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి విడులైన నిధుల వివరాలను అధికారులు తెలియజేశారు. నాణ్యతా ప్రమాణాలతో పాటు వేగంగా రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఐఏఎస్ అధికారి కృష్ణతేజ తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 6నెలల్లో మండలంలోని రోడ్ల పనులు పూర్తికావాలి : ప్రత్తిపాటి

**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త :** మండలంలోని రోడ్ల నిర్మాణ పనుల్ని రానున్న అరు నెలల్లో పూర్తిచేస్తామని, నియోజకవర్గంలో ఎక్కడా రోడ్ల సమస్య ఉండటానికి వీల్లేదని, రాష్ట్రంలోని అన్ని ప్రధాన రోడ్ల మరమ్మత్తులు నిర్మాణ పనుల్ని కూటమి ప్రభుత్వం ఇప్పటికే 90శాతం పైన పూర్తిచేసిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మండల పరిధిలోని బోయపాలెం, చెంఘీస్కాన్‌పేట రోడ్డు నిర్మాణపనులకు శంఖుస్దాపన అదివారం నిర్వహించి అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు. గ్రామాలు, మండల కేంద్రాల నుంచి నియోజకవర్గ కేంద్రానికి అనుసంధానంగా మంచి రోడ్లు ఉంటేనే రాకపోకలు సక్రమంగా వేగంగా ఉంటాయని, తద్వారా ప్రజల వ్యక్తిగత,



వ్యాపార కార్యకలాపాలకు ఇబ్బందులు ఉండవని అన్నారు. 3.8కిలోమీటర్ల నిర్మాణ పనులన్నీ వర్షాకాలం లోపే పూర్తిచేయాలని, పనుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా నిర్మాణం పూర్తిచేయాలన్నారు. 3.8కిలో మీటర్లలోనే 500మీటర్ల వరకు బోయపాలెం గ్రామ మధ్యలో డ్రైనేజ్ నిర్మాణాన్ని కూడా పూర్తిచేయాలన్నారు. బోయపాలెం, లింగారావుపాలెం రోడ్లుకూడా అనుమతులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ఫిరంగిపురం నుంచి లింగారావుపాలెం రోడ్డు నిర్మాణ పనులపై అధికారుల్ని అరాతీసి అయన అనుకున్న సమయానికి పనులు పూర్తికావాలని, వర్షాలు ప్రారంభమైతే పనులకు అవరోధం కలుగుతుందని అధికారులకు సూచించారు. రోడ్ల నిర్మాణంలో ఎక్కడా అవకతవకలు జరగడానికి వీల్లేదని, నాణ్యతా ప్రమాణాలకు తగినట్లుగా పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జీ తోట రాజా రమేష్, టీడీపి నాయకులు కామినేని సాయి బాబు, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కక్కెర నాగేశ్వరరావు, షేక్ రాజా మహమ్మద్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను ఆదుకొంటున్న ఘనత కూటమిదే : ఎమ్మెల్యే ధూళిపాళ్ల

**పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త:** అన్ని వర్గాలను ఆదుకొంటున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. ఎలాంటి రాయితీకార్డులు లేకుండా వైద్యం చేయించుకున్న వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి సిద్దంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉదారంగా సీఎం సహాయనిధి ద్వారా ఆదుకొంటున్నారన్నారు. శక్తివంచన లేకుండా పేదలకు సహాయ సహకారాలు అందించడమే ధ్యేయంగా తాను పనిచేస్తున్నట్లు నరే ంద్రకుమార్ స్పష్టం చేశారు. చేబ్రోలు



మండలం వేజండ్ల గ్రామానికి చెందిన షేక్ ఖాజావలి రూ.46,080, పఠాన్ షాహిద రూ.40వేలు, చేబ్రోలు గ్రామానికి చెందిన మల్లవరపు సొరేలు రూ.37,205, కారుమూరి మరియమ్మ రూ.22,074, వడ్లమూడి గ్రామానికి చెందిన షేక్ మెహరున్ రూ.89,775,మంచాల గ్రామానికి చెందిన నిమ్మ శిరీష రూ.50వేలు, పెదకాకాని మండలం అనుమర్లపూడికి చెందిన అద్దంకి గోపి రూ56,778, నంబూరు గ్రామానికి చెందిన లంకిరెడ్డి రఘునాథరెడ్డికి రూ.41,122, షేక్ షాదీఖా రూ.23,603 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ కృషిని కొనియాడారు. సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే నరేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, చేబ్రోలు పార్టీ అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి వశేష స్పందన

**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త :** యడ్లపాడులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పుటిగంపు సరిత ఫౌండేషన్ అధ్వర్యంలో అదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. విజయవాడ హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్, గుంటూరు హెల్త్ కేర్ హాస్పిటల్, శ్రీకృష్ణ ఫ్రీ మెడికల్ అర్గనైజేషన్ వారి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్, గుండె జబ్బులకు



సంబంధించి బిపి, షుగర్, ఈసీజి, ఎకో, పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ ఫారుక్ ఖాన్, డాక్టర్ వినోద్ అధ్వర్యంలో 250మంది శిబిరంలో వైద్య సేవలు సద్వినియోగ చేసుకున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ పుట్టిగంపు వెంకటేశ్వరరావు తెలియజేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## అత్యంత వైభవంగా శ్రీ ఆంజనేయ దివ్యానుగ్రహ హోమార్చన

**బాపట్ల,మార్చి9,ప్రభాతవార్త:** అత్యంత వైభవంగా శ్రీ ఆంజనేయ మూల మంత్ర సహిత నవకుండాత్మక నవగ్రహ దివ్యానుగ్రహ హోమార్చన కార్యక్రమంను నిర్వహించామని శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు అన్నారు. ఆదివారం స్థానిక కోన కళాక్షేత్రంలో భారీ ఎత్తున నవగ్రహ జపాలు, పూజలు, తర్పణలు, ఆంజనేయ



స్వామి మూల మంత్రం తో ఆంజనేయ స్వామి,నవగ్రహ హోమాలు ఆంజనేయస్వామి వారికి తమలపాకులు, పుష్పార్చన, అరటిపండ్లతో, అప్పాలు వడలతో పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు సారథ్యంలో ముత్తేవి శ్రీనివాస శశికాంత్ యాజ్ఞీకంలో మేడూరి అప్పలాచార్యులు, పరాశరం రఘురామ్, పంగులూరి కౌండిన్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని స్వామి వారి తీర్ధప్రసాదాలను స్వీకరించారు. అనంతరం అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్‌చే సుమారు రెండువేల మంది భక్తులకు అన్న ప్రసాదం అందచేశారు..

## పశువుల దొంగలు అరెస్టు

### -కేసును చాకచక్యంగా చేదించిన కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర

**కర్లపాలెం,మార్చి9,ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో ఈ నెల మూడో తేదీన జరిగిన పశువుల దొంగతనం కేసును కర్లపాలెం ఎస్సై రవీంద్ర చేదించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు



చేసిన విలేకరుల సమావేశంలో ఆయన చోరీ వివరాలను వెల్లడించారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం కి చెందిన బైరబోయిన వెంకటేశ్వర్లు, అంబటి అనిల్, సాయిచంద్ అనే వ్యక్తులు నాలుగో తేదీన తెల్లవారుజామున నాలుగు గంటలకు కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో కాగిత ముక్కంటికి చెందిన మూడు గేదలు,వాటి దూడలను ఒక టాటా ఏసీ వాహనంలో ఎక్కించుకుని వాటిని ఎర్రగొండపాలెం పరిసరాల్లో ఉంచారు. ఫిర్యాది కాగిత ముకంటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించిన కర్లపాలెం ఎస్సై రవీంద్ర బాపట్ల ఎస్పీ, డి.ఎస్.పి, రూరల్ సీఐ హరికృష్ణ పర్యవేక్షణలో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను ఈనెల 9వ తేదీన ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం గ్రామంలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి చోరీకి గురైన మూడు గేదలు వాటి దూడలు చోరీకి ఉపయోగించిన ఒక గ్లామర్ బైక్ ఒక టాటా ఏసీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహించి చోరీ వివరాలను తెలిపారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్సై రవీంద్ర వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ,డిఎస్పి కేసు విచారణ అధికారి ఎస్సై రవీంద్రను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ ఈ కేసు దర్యాప్తులో జిల్లా ఎస్పీ తుషార్ డూడి,బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, రూరల్ సీఐ హరికృష్ణ సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు కేసు వివరాలను వారికి తెలియజేస్తూ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి చోరీకి గురైన గేదెలను వాటి దూడలను చోరీకి ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం

చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త: మండల న్యాయసేవాధికార సంస్ధ ఆధ్వర్యంలో శనివారం స్ధానిక సాంబశివనగర్‌లోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో111 కేసులు పరిష్కారమైనట్లు మండల న్యాయసేవాధికార సంస్ధ చైర్మన్ మరియు



ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) కె నరేంద్రరెడ్డి తెలిపారు. క్రిమినల్ కేసులు 53,చెక్‌బౌన్స్ కేసులు 11, భరణం కేసులు05, విసి కేసులు05,సివిల్ కేసులు 10, ఎక్సైజ్ కేసులు 14, ప్రీలిటిగేషన్ కేసులు12 పరిష్కారం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీస్‌శాఖ అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి : రైతు సంఘం అధ్యక్షులు

**చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త:** గుంటూరులోని వ్యవసాయశాఖ కమీషనర్ కార్యాలయం చుట్టుగుంట వద్ద ఉదయం 10గంటలకు జరిగే ధర్నాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం పెదనందిపాడు మండలకేంద్రంలో కొల్లా వెంకయ్య గ్రంధాలయంలో నల్లమడ రైతు సంఘం నాయకులు సమావేశమై 10వతేది సంయుక్త కిసాన్‌మోర్చా అధ్వర్యంలో స్వామినాధన్ కమిటి సిఫారుసులను పూర్తిగా అమలు చేయాలని, కనీస మద్దతు ధరలకు చట్టభద్రత కల్పించాలని, బర్లీ పొగాకు పంటను టుబాకో బోర్డు పరిధిలోని తీసుకురావాలని కోరుతూ వ్యవసాయ శాఖ కమీషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు నల్లమడ రైతు సంఘం రైతులకు పిలుపునిచ్చింది.



## అసిస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త:** పట్టణంలోని స్వచ్ఛంద సేవాసంస్థ అసిస్ట్, ఐటిసి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు మాట్లాడుతూ మహిళలు ప్రస్తుత పరిస్దితులలో అవలంభించవలసిన విధానం అభివృద్దికి




ఆచరించవలసిన పద్దతులు అందరితో కలిసి మెలిసి ఉండాల్సిన అవసరం గురించి తెలియచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని అసిస్ట్ అసోసియేట్ డైరక్టర్ జాష్టి విష్ణుప్రియ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ అసోసియేట్ డైరక్టర్ జాష్టి కృష్ణ హరీష్, ఐసిడిఎస్ యడ్లపాడు సెక్టార్ సూపర్‌వైజర్లు జోజమ్మ, వెంకటరమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, అసిస్ట్ సిబ్బంది, మేలుకొలుపు సిబ్బంది పాల్గొన్నారు.

## టొయోటా కిర్లోస్కర్ నుండి హైలక్స్ బ్లాక్ ఎడిషన్

**విజయవాడ, మార్చి 9, ప్రభాతవార్త :** టొయోటా కిర్లోస్కర్ భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు రోజువారీ నగర వినియోగానికి ఆఫ్ రోడింగ్ అడ్వంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అధ్భుతమైన జీవనశైలి యుటిలిటి వాహనాన్ని సంప్రదాయ ధృఢత్వం, శక్తి, పనితీరును నిలుపుకుంటూ అధునాతనమైన ఆల్ బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**పెదకూరపాడు, మార్చి 9 ప్రభాతవార్త :** మండలంలోని మల్లాది శివారు పొందుగల గ్రామం గాయత్రి తీర్థం శ్రీరామకృష్ణ శాంతి ఆశ్రమంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ఆశ్రమంలో ఇటువంటి శిబిరం ఏర్పాటు చేసిన వారిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భవిరిశెట్టి వెంకటేశ్వరరావు, మల్లాది, పొందుగుల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా లగడపాడులో మహిళా దినోత్సవ వేడుకలు

**పెదకూరపాడు, మార్చి 9 ప్రభాతవార్త :** ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా పెదకూరపాడు మండలంలోని లగడపాడు గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి ఆధ్వర్యంలో



పాఠశాల పూర్వ విద్యార్థులు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారత లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో, పితృ సొమ్య నిబంధనలు సవాల్ చేయటంలో పురుషుల ప్రమేయం యొక్క ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి చిల్లపల్లి సత్యం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులకు ధీటుగా సమైక్య శక్తులుగా, సాహస మూర్తులుగా ఉద్యమించాలని మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదని అన్నారు. మరో పూర్వ విద్యార్థి సువర్ణలక్ష్మి మాట్లాడుతూ యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవత అని ఆర్యోక్తి అని దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలంద ఎకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, కాని దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తి పై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. అనంతరం హెచ్ఎం పాఠశాల పూర్వ విద్యార్థినిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పద్మారావు, లక్ష్మణ, చంద్రం, పుష్పలీల, అన్నమ్మ, సుశీల, మౌలాలి, యలమంద, లక్ష్మణస్వామి, మహబూబ్ సుభాని, ఫిలిప్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎంప్లాయిబిలిటీ ప్రోగ్రాం శిక్షణా తరగతులు విద్యార్థులకు ఉపయోగకరం

**చెరుకుపల్లి, మార్చి 9, ప్రభాతవార్త :** ఎంప్లాయిబిలిటీ ప్రోగ్రాం శిక్షణా తరగతుల వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని టిఆర్‌సి ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ రావి శ్యాంప్రసాద్ అన్నారు. ఆదివారం గూడవల్లిలోని ఐటిఐ కళాశాలలో బెంగుళూరుకు చెందిన ఉన్నతి ఫౌండేషన్ నెల రోజులు నిర్వహించిన యునెక్స్ట్, ఎంప్లాయిబిలిటి ప్రోగ్రాం శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో ఆంగ్లభాషపై పట్టు, జీవన నైపుణ్యాలు, నైతిక విలువలు, డిబేట్, పబ్లిక్ స్పీకింగ్, ఇంటర్వూలలో పాల్గొనటం, సైకాలజీ, పర్సనాలిటి డవలప్‌మెంట్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ కె రామకృష్ణారెడ్డి శిక్షణ ఇచ్చారని తెలిపారు.

## పరిశ్రమలు అభివృద్ధిచెందాలి

**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త :** ఆర్థిక క్రమశిక్షణ మానవ సంబంధాలు మరియు ఉద్యోగుల సంక్షేమం అలవర్చుకుని పరిశ్రమలు అభివృద్ధి చెందాలని గుంటూరు రిజినల్ యూబిఐ డిజిఎమ్ సయ్యద్ జవహర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అనంతలక్ష్మీ స్పిన్నింగ్ మిల్ వార్షికోత్సవ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. మిల్లు మేనేజింగ్ డైరెక్టర్ సామినేని కోటేశ్వరరావు అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫణికుమార్ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా అభినందనలు తెలియజేసారు. కార్యక్రమంలో యాక్సిక్ బ్యాంకు ఎస్‌విపి షేక్ రియాజ్ అహ్మద్, బ్యాంకు ఎవిపి పి కోటేశ్వరరావు, సీనియర్ మేనేజర్ యూబిఎల్ రాజేంద్రకుమార్, గుంటూరు టెక్స్‌టైల్ పార్కు ఎస్‌విపి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల 14వ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య,మార్చి 9,ప్రభాతవార్త :** నగర శివారులో నెలకొన్న కళ్ళం హరనాధరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో 14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారని డాక్టర్.ఎం.



ఉమాశంకరరెడ్డి తెలిపారు. వార్షికోత్స వానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న సిహెచ్ దినేష్‌రెడ్డి ,ఐఆర్ఎస్,సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ,విజయవాడ డివిజన్,సౌత్‌సెంట్రల్ రైల్వే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన జీవితంలో ప్రతిమార్పును గమనిస్తూ తదనుగుణంగా నిర ్ణయాలు మరియు ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలని సూచించారు.కళాశాల వ్యవస్థాప కుడు కళ్ళం హరనాధరెడ్డిని ఒక గొప్ప ఉదాహరణగా తీసుకొని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగి వ్యక్తిగతంగా సమాజ నిర్మాణానికి కృషిచేయాలని తెలిపారు.ప్రత్యేక అతిధిగా పాల్గొన్న శ్రీదేవి నిరా,వైస్ ప్రెసిడెంట్,స్మార్ట్ బ్రిడ్జ్,హైదరాబాద్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక విప్లవ మార్పులతోపాటు విద్యార్థులు త్వరితగతిన నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి మాట్లాడుతూ 2024-25వార్షిక నివేదికను సమర్పిస్తూ విద్యా సంవత్సరంలో విద్యార్థులు మరియు కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు.ఈ విద్యాసంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు రూ.25లక్షల మెరిట్ స్కాలర్‌షిప్‌లు అతిధుల ద్వారా అందజేశారు.వార్షికోత్స వేడుకల్లో కళాశాల చైర్మన్ కళ్ళం మోహనరెడ్డి,వైస్‌చైర్మన్ పి.వేంకటేశ్వరరెడ్డి,కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్లం నవ్య,వివిధ విభాగాధి పతులు మరియు కళాశాల ఉపాధి కల్పనశాఖ ముఖ్య అధికారి డాక్టర్ పిఎల్.మాధవరావు పాల్గొన్నారు.

## స్పష్టమైన దృష్టి ప్రకాశంతో సంతృప్తికరమైన జీవితం: డాక్టర్ చల్లగుండ్ల

**రెంటచింతల, మార్చి 9 ప్రభాతవార్త:** స్పష్టమైన దృష్టి ప్రకాశం సంతృప్తికరమైన జీవితానికి కీలకమని చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు సభ్యులు, వైద్యులు చల్లగుండ్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రెంతచింతలలోని శివాలయం కల్యాణ మండపం ఆవరణలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో చల్లగుండ్ల ఛారిటబుల్ ట్రస్టు సహకారంతో శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ దృష్టి సమస్యలు ఉన్నవారు కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహాలు,



సూచనలు పాటిస్తూ ఆనందంగా గడపాలని అభిలషించారు. నేత్ర వైద్యురాలు వందన ఆధ్వర్యంలో సిబ్బంది 184 మందికికి కంటి పరీక్షలతోపాటు బీసీ, షుగర్ పరీక్షలు చేశారు. 66 మందికి కంటి శుక్ల ఆపరేషన్లకై శంకర కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో బండారు చిరంజీవి, జనార్దన్, నాళం పెద్దబాబు, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, యేచూరి వెంకటసైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలి

### -లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గోపీచంద్

**పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త:** మహిళలు సాధికారత సాధించే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్



పి.గోపీచంద్ సూచించారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని ఆయన మాట్లాడారు. గతంతో పోల్చుకొంటే మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారన్నారు. పురుషులతో పాటు మహిళలు కూడా పోటీ పడుతున్నారని, ఇది శుభపరిణామమన్నారు. ప్రతి మహిళా తమ కాళ్ళపై తాము నిలబడేవిధంగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మహిళాభ్యున్నతికి చేస్తున్న కార్యక్రమాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా స్వర్ణపురి మహిళా క్లబ్ సభ్యులు చైతన్యవంతులై అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నాం న్నారు. మహిళాక్లబ్ ముందంజలో ఉండడం వల్లే ఇటీవల అనేక బహుమతులు కూడా గెలుచుకోవడం జరిగిందన్నారు. స్వర్ణపురి మహిళా క్లబ్ రాష్ట్రంలోని అన్ని క్లబ్‌లకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన స్వర్ణపురి మహిళాక్లబ్ అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి మాట్లాడుతూ పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. సంపాదించిన సొమ్ములో కొంత సేవా కార్యక్రమాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్న ఉద్దేశంతోనే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సి.బాల స్వామి, వి.వెంకటసుబ్బయ్య, రీజియన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి, జోన్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి, జోన్ ఛైర్‌పర్సన్ సిహెచ్ శివరామకుమారశర్మ, సంఘమిత్ర సమాజ సేవాకేంద్రం ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, పొన్నూరు కళాపరిషత్ ఛైర్మన్ ఎస్.ఆంజనేయులు నాయుడు, సూరా రామారావు ప్రసంగించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ రచయిత్రి చుండూరు శేషమాంబ, ప్రొఫెసర్ డాక్టర్ కె.వెంకటలక్ష్మి, చిత్రకారిణి మునిపల్లె భవాని, వడ్ల కంకులతో వివిధ కళాఖండాలు తయారు చేసిన ఎస్.శివనాగేశ్వరమ్మను ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పరాశరం శేషకుమారి, కోశాధికారి బి.శబలాదేవి, పాల్గొన్నారు.

## నూరుశాతం పన్ను వసూలే లక్ష్యంగా ముందుకు సాగాలి

### -మునిసిపల్ కమిషనరు ముప్పాళ్ళ రమేష్‌బాబు



**పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త:** నూరుశాతం పన్ను వసూలే లక్ష్యంగా సిబ్బంది ముందుకు సాగాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు ఆదేశించారు. ఈ నెలాఖరునాటికి నూరుశాతం వసూలు చేయాల్సిందేనన్నారు. పన్ను వసూలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సెలవు దినాలు అయినప్పటికీ సిబ్బంది వారి వారి ఏరియాలలో పన్ను వసూలు చేయాల్సిందేనన్నారు. రెవెన్యూ అధికారులు, సచివాలయ అడ్మిన్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా పన్నులను సకాలంలో చెలి ంచి స్వర్ణపురి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్నులు చెల్లించడం ద్వారానే పట్టణంలోని పౌరులకు వసతులు కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో పట్టణ ప్రజలు మునిసిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

**నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం :** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ కారణంగా గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నుంచి మళ్ళీ పున :ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ రమేష్‌బాబు తెలిపారు. పట్టణంలోని ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను పరిష్కార వేదిక కార్యక్రమంలో అందజేయవచ్చని చెప్పారు.

## భాజపా ఓబిసీ విభాగాన్ని బలోపేతం చేయాలి

### -బీసి జిల్లా అధ్యక్షుడు తుల్లిమిల్లి రామకృష్ణ

పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త: గ్రామ, వార్డు స్థాయిలో బిజెపి ఓబిసి విభాగాన్ని బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు అడుగులు వేయాలని ఓబీసి జిల్లా అధ్యక్షుడు తుల్లి మిల్లి రామకృష్ణ అన్నారు. ఆదివారం జరిగిన గ్రామ, మండల కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి చేస్తున్న



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ఓబీసి సభ్యులను చైతన్యపరచాలన్నారు. ఈ సందర్భం గా గ్రామ, మండలకమిటి సభ్యులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి మకుటం శివ, కార్యదర్శి శేషగిరి, నాయకులు ఆరె వెంకట్రావు, గంజేరుపల్లి సాంబశివరావు, కఠారి ప్రసాద్, గోపి తదితరులున్నారు.

## సేవా తత్పరుడు కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ యాసిన్

### -మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైపుల్లా

**పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త:** అంజుమన్ కమిటి అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పనిచేసిన స్వర్గీయ షేక్ యాసిన్ సేవా తత్పరుడుగా పేరుగాంచారని రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైపుల్లా అన్నారు. స్థానిక రేపల్లె బస్టాండ్ సమీపంలోని షేక్ యాసిన్ విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైపుల్లా మాట్లాడుతూ యాసిన్ సేవలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర షేక్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమించడం జరిగిందన్నారు. షేక్ కార్పోరేషన్‌ను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని అభివృద్ధికి బాటలు వేసేలోపే యాసిన్‌ను దురదృష్టం వెంటాడిందన్నారు. యాసిన్ మృతి మైనార్టీలకు తీరని లోటన్నారు. యాసిన్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. తొలుత యాసిన్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి గౌరవాధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), ఎస్ఎం బాషా, పుట్లా సంపత్, రుద్రపాటి ఆదిశేషు, షేక్ మహమూద్, మొల్లా నసీరుద్దీన్, షౌకత్ తదితరులున్నారు.

## పెదకూరపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడా వేదిక ఏర్పాటు

**పెదకూరపాడు, మార్చి 9 ప్రభాతవార్త :** క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడంలో జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్



ప్రథమంగా నిలుస్తున్నారు. తనకు విద్యాబుద్దులు నేర్పిన పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇటీవల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి. రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయుడు లైన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు రాయపూడి సాంబశివరావు మాస్టారు, పాఠశాల యాజమాన్యం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి రమేష్‌ను కలిసి క్రీడా పోటీల నిర్వహణకు, పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందించేందుకు క్రీడా వేదిక ఆవశ్యకతను వివరించి నిర్మాణానికి సహకరించాలని కోరారు. తక్షణం స్పందించిన రమేష్ నిర్మాణ పనులకు స్థానిక నేతలతో కలిసి శంఖుస్థాపన చేశారు. క్రీడా వేదిక నిర్మాణానికి అయ్యే రూ.50 వేల ఖర్చును బరాయించి నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. పనులు శరవేగంగా సాగుతున్నాయని, మార్చి నెల చివరికి వినియోగంలోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా రమేష్ తెలిపారు.

## సుమేధా హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య,మార్చి 9,ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీజీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో ఉమెన్స్‌డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి ఏడాది మార్చి 8న ప్రత్యేకంగా నిర్వహించుకుంటాం, వివిధ రంగాల్లో మహిళలు సాధించిన కృషి విజయాలను గుర్తుంచడానికి వారిని



అభినందించడానికి ఈ దినం ఒక ప్రత్యేక వేదిక అని చెప్పుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం 15ఏళ్లు అధికారంలో ఉంటే రాష్ట్రానికి తిరుగే ఉండదు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల, మార్చి9, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం 15 సంవత్సరాలు అధికారంలో ఉంటే దేశంలో రాష్ట్రానికి తిరుగే ఉండదని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం మండలంలోని



గణపవరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహన్ని ప్రత్తిపాటి ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్చిని ప్రారంభించారు. అనంతరం బస్‌షెల్టర్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మే నెలనుంచి కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, ఉచిత బస్‌ప్రయాణ పథకాలు అమలుచేయనుందని అన్నారు. ప్రజల సంతోషమే పరమావధిగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి అందరి మద్దతు ఉండాలని అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా అమలుచేసి తీరుతుందని, స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం వైసిపి చేసే విషప్రచారాన్ని నమ్మవద్దని ప్రత్తిపాటి సూచించారు. ప్రతిపక్షం ఎన్ని కుట్రలు చేసినా స్వార్ధ రాజకీయాలతో ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పుల్లారావు అన్నారు. అరాచక ప్రభుత్వాన్ని మరలా ఎప్పటికి కలలో కూడా చూడకూడదనేలా గొప్ప సదాశయంతో అందరూ ఐకమత్యంగా పనిచేయాలని అన్నారు. యుగపురుషుడు ఎన్టీఆర్ పేదల కోసం అమలు చేసిన సంక్షేమపథకాలు నేటికి దేశవ్యాప్తంగా రోల్‌మోడల్‌గా ఉన్నాయని ఇది చాలా గర్వించదగిన విషయమని ప్రత్తిపాటి అన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు అమలు చేసిన, చేస్తున్న పథకాలే అన్ని రాష్ట్రాలకు ఆదర్శమని అన్నారు. వారి బాటలోనే విన్నూత్న ఆలోచనా విధానంతో భవిష్యత్ నాయకుడిగా లోకేష్ తన పనితీరుతో ప్రజలను మెప్పిస్తున్నాడని ప్రత్తిపాటి కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియచేశారు. గణపవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి తప్ప ఎవరూ,మరెవరూ చెప్పుకోవటానికి ఏమీ చేయలేదనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు. రూ 1000కోట్లతో నిర్మించిన బైపాస్ నిర్మాణంతో గణపవరం చిలకలూరిపేట రూపురేఖలే మారిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోట రాజారమేష్, ధనలక్ష్మీ సంస్థల డైరక్టర్ పేర్ని వీరనారాయణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జిజిహెచ్ సూపరింటెండెంట్‌డాక్టర్ రమణ యశస్వి, గంగా శ్రీనివాసరావు,నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట రూరల్ మండలాల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, కెల్లంపల్లి అచ్చయ్య, కెల్లంపల్లి శ్రీనివాసరావు, కంచర్ల శ్రీనివాసరావు, వీరగంధం రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరును జయప్రదం చేయండి: మాజీ ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, మార్చి 9 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా కేంద్రంలో ఈ నెల 12న నిర్వహించ తలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పల్నాడు జిల్లా వైకాపా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిరసన కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.



నరసరావుపేటలోని వైకాపా జిల్లా కార్యాలయం నుంచి ర్యాలీగా జిల్లా కలెక్టరు కార్యాలయం చేరుకుని మెమోరాండం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మాచర్ల, మార్చి 9 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని 10వ వార్డుకు చెందిన అమరలింగం శ్రీశైలం రహదారి నుంచి బైక్ మీద మాచర్లకు వస్తూ ఉండగా, మండాది రోడ్డులో రివర్స్ చేస్తున్న లారీకి బలంగా తగలడంతో దుర్మరణం చెందారు. పోస్టుమార్టం కోసం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారు. దీంతో బంధువుల రోదనలు మిన్నంటాయి. కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.



## గడ్డివామి దగ్ధం

**పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త:** పట్టణంలోని సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలోని ప్రైవేట్ గోశాలకు సంబంధించిన గడ్డివామి ఆదివారం అగ్నికి ఆహుతైంది. అగ్ని ప్రమాద విషయం అందుకున్న బాపట్ల అగ్నిమాపశాఖాధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. భావనారాయణస్వామి దేవాలయంలో డొక్కు వెంకటేశ్వర్లు గత కొన్నేళ్ళుగా గోశాలను నిర్వహిస్తున్నాడు. అందుకు సంబంధించి గోవులకు అవసరమైన పశుగ్రాసాన్ని గోశాల పక్కన ఉన్న



ఖాళీ ప్రదేశంలో గడ్డివామి వేసుకొన్నాడు. అయితే కొంత మంది ఆకతాయిలు ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని పలువురు అనుకొంటు న్నారు. సుమారు మూడెకరాల గడ్డి వామి దగ్ధమైంది. దీని విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని నిర్వాహకుడు చెప్తున్నారు. బాపట్ల అగ్నిమాపకశాఖాధికారి వై.వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. పెను ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకొన్నారు. ప్రమాద నియంత్రణలో అగ్నిమాపక సిబ్బంది మంగూ నాయక్, గోవర్ధనరావు, అనీల్, సునీల్ తదితరులున్నారు.

**ప్రమాదానికి కారణం గంజాయి బ్యాచ్చేనా...?**

పట్టణానికి నడిబొడ్డున విశాలమైన ప్రదేశంలో సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ఉంది. ఈ దేవాలయం కింద సంస్కృత కళాశాల, ఓరియంటల్ పాఠశాల నిర్వహణ జరుగుతుండేది. అయితే ఈ రెండు విద్యా సంస్థలను అప్పటి ప్రభుత్వాలు మూసేయడంతో ఇక్కడ విద్యాలయాల నిర్వహణ జరగడం లేదు. దీంతో ఇక్కడి భవనాలను, ఆట స్థలం ఖాళీగా ఉండడంతో పొన్నూరులోని ఎక్కడెక్కడి వారంతా ఇక్కడే వచ్చి ఆడుకోవడం......పాడుకోవడం.....మద్యం సేవించడం....గంజాయి సేవించడం వంటి అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు పలువురు చెప్తున్నారు. అదీగాక దేవాలయానికి సంబంధించి చుట్టూ ప్రహరీగోడలు లేకపోవడం, కొద్దో, గొప్పో ఉన్నటువంటి గోడలు ఎత్తు తక్కువగా ఉండడంతో గోడలు దూకి మరీ ఖాళీ స్థలంలోకి వచ్చి వారి కార్యకలాపాలు పూర్తి చేసుకొని వెళ్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం కావడంతో గడ్డి వామి చాటున కొంత మంది యువత గంజాయి సేవించడానికి వచ్చి అందుకు సంబంధించిన నిప్పును వదిలేసి వెళ్ళడంతో ఈ ప్రమాదం సంభవించి ఉండవచ్చని దేవాలయం చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు వాపోతున్నారు. భవనాలు శిధిలావస్థకు చేరి త్రాచుపాములు, ఇతర విష సర్పాలకు నిలయంగా మారింది. భవనాలకు సంబంధించిన ఫ్లోరింగ్ కూడా పూర్తిగా దెబ్బతిన్నది. పిచ్చిచెట్లు కూడా మొలచి అపరిశుభ్ర వాతావరణాన్ని తలపించేలా ఉందంటున్నారు. ఈ భవనాలను అద్దెకిచ్చేందుకు రెండు పర్యాయాలు టెండర్లు పిలిచినప్పటికీ కొన్ని రాజకీయ కారణాల వల్ల ఆగిపోయింది. ఇప్పటికైనా దేవాదాయశాఖాధికారులు ఖాళీ భవనాలను, ఖాళీ స్థలాన్ని అద్దెకిచ్చి ఆస్తులను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు. ఖాళీగా వున్న భవనాలను అద్దెకిచ్చినట్లయితే తద్వారా వచ్చే ఆదాయంతో దేవాలయానికి చుట్టూ ప్రహరీగోడలు, ఇతర అభివృద్ధి పనులు నిర్వహించుకునేందుకు అవకాశం ఉంటుందని పలువురు చెప్తున్నారు. ఇక పోతే దేవాలయానికి అసిస్టెంట్ కమిషనర్ ఉన్నప్పటికీ, ఇక్కడి అధికారిని మహానంది దేవస్థానానికి ఇన్‌చార్జిగా నియమించడంతో అసిస్టెంట్ కమిషనర్ పూర్తిస్థాయి బాధ్యతలు అక్కడే నిర్వహిస్తున్నారు. ఇక్కడి ఆస్తులను, దేవాలయంలో జరిగే కార్యక్రమాలను పర్యవేక్షించేవారు కరవయ్యారని పలువురు భక్తులు కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ దేవాలయ బాధ్యతలను పక్కనే ఉన్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయం అధికారికి అప్పగిస్తే పరిపాలన కూడా సౌలభ్యంగా ఉంటుందని పలువురు భక్తులు చెప్తున్నారు. ఈ అంశాలన్నింటిని దేవాదాయశాఖాధికారులు పూర్తిస్థాయిలో ఆలోచించి తగు నిర్ణయాలు తీసుకొని దేవాలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మాచర్ల, మార్చి 9 ప్రభాతవార్త:** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు పట్టణంలోని వైభవ్ రెసిడెన్సీ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. రోటరీక్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు రంగాల్లో నిష్ణాతులైన ప్రముఖులు డాక్టర్ కోసూరి అనంతసునీత, రామరాజు లక్ష్మిశ్రీనివాసు, పాతూరి కోటేశ్వరమ్మ, మల్లిపెద్ది అరుణలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు నిమ్మగడ్డ సురేఖ మాట్లాడుతూ మహిళలను గౌరవించిన ప్రదేశంలో దేవతలచే



ఆశీర్వదించబడతారని అన్నారు. కార్యక్రమానికి ముందుగా శ్రీసత్యసాయి విద్యావిహార్ బాలికలు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అత్తపాత్ర, అమ్మ పాత్ర రెండు ఒకేరకంగా ఉన్నప్పుడు సమాజంలో మహిళల గౌరవం మరింత పెంపొందుతుందని ప్రముఖ వైద్యులు రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండ లీలా శివప్రసాద్, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, తుమ్మల రాధ, కల్పనాదేవి, డాక్టర్ అనురాధ, రోటరీ క్లబ్ సభ్యులు, జాగృతి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. ప్రతి కుటుంబం ఉన్నతంగా ఎదగడానికి మహిళల పాత్ర అమోఘమైందని రోటరీక్లబ్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పఠాన్ నాగూర్‌వలి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన మహిలలకు బహుమతులను ప్రదానం చేశారు.

## బాలికోన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మాచర్ల, మార్చి 9 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత



పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 1979-80 బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు పాఠశాలలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ సకీనా, న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు ఆనాటి అనుభవాలను పంచుకున్నారు. పూర్వవిద్యార్థులంతా పాఠశాల గదులను కలియతిరిగారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రముఖ రంగాల్లో స్థిరపడిన వారంతా సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఫేర్వెల్‌డే వేడుకలు

**మాచర్ల, మార్చి 9 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, యాజమాన్యం రామకృష్ణ, శ్రీధర్‌గుప్తా, సదాశివరాజు, వాణి, హరీష్ చంద్రలు



ప్రసంగించారు. పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు పరీక్ష సామగ్రి, షీల్డ్స్ ప్రదనం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌ఛార్జిలు గౌరి, నాగజ్యోతి, శ్రీలక్ష్మిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు అంజనానాయక్, తదితర పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా వాణి విద్యానికేతన్ 40వ వార్షికోత్సవ వేడుకలు

**మాచర్ల, మార్చి 9 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలో ఉన్న వాణి విద్యానికేతన్ పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్‌ఎం కె.వి.రమణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



నరసింహారావు మాట్లాడుతూ ఒక విద్యాసంస్థను 40 సంవత్సరాలుగా నడిపించిన రమణను, ఉపాధ్యాయులను, విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. మరో ముఖ్యఅతిథి ఎంఈఓ అల్లి సురేష్ మాట్లాడుతూ విద్యను మించిన ఆస్తి లేదని, విలువలతో కూడిన క్రమశిక్షణ కలిగిన పాఠశాలలో పిల్లలను చదివించడం ద్వారార పిల్లల పురోభివృద్ధికి తోడ్పడినవారవుతారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ అండ్‌ఎం డివిజన్ డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ సీహెచ్ లక్ష్మీనారాయణ, విశ్రాంత ఉపవిద్యాధికారి గాదె రామకృష్ణ, పాఠశాల డైరెక్టర్ కె.అంజనీకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## పందుల సంచారంతో పలు ఇబ్బందులు

**చెరుకుపల్లి, మార్చి 9, ప్రభాతవార్త:** మండలంలో పందుల సంచారంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురువుతునా న్నమని వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన చెరుకుపల్లి, గుళ్ళపల్లి, కనగాల, గ్రామాల్లో పందుల సంచారం కారణంగా నివాస ప్రాంతాల మధ్య అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి దుర్వాసన వెదజల్లుతూ ప్రజలు అసౌకర్యానికి గురువుతున్నామని వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోమారు ఈ పందుల సంచారం కారణంగా అంటురోగాలు సైతం వ్యాపిస్తున్నాయని, దోమలు, క్రిమికీటకాలు వ్యాపిసూ _ తీవ్ర అపరిశుభ్రతవాతావరణం నెలకొంటుందని భయాందోళన సైతం వ్యక్తం చేస్తున్నారు. పందుల సంచారాన్ని అరికట్టాలని పలుమార్లు పంచాయితీల అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ కఠిన చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## లీలావతి హస్పటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త:** పట్టణంలో ఆర్‌విఎస్‌సివిఎస్ హైస్కూల్ రోడ్డులో డాక్టర్ లావు సుష్మ ఏర్పాటుచేసిన లీలావతి హస్పటల్‌ను ఆదివారం మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. అనంతరం అత్యాధునికమైన వైద్యసేవలను చిలకలూరిపేట ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చినందుకు డాక్టర్ లావు సుష్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావు ఆరుణ, డాక్టర్ కొమ్మినేని వీరశంకరరావు, ధనలక్ష్మీ సంస్థల డైరెక్టర్ పేర్ని వీరనారాయణ, టిడిపి మహిళా కౌన్సిలర్ కూనల ప్రమీల, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీధైర్యలక్ష్మీ నారాయణుల కళ్యాణం

**గుంటూరు కల్చరల్, మార్చి 9, ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేట లోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ప్రదాన అర్చకులు మర్రిపాటి ప్రసాద్ శర్మ,ధర్మకర్త మర్రిపాటి పార్ధసారధి ఆధ్వర్యంలో జరుగుతున్న 30వ వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం ఉదయం గోపూజ, గణపతి పూజ, శ్రీచక్రమేరుకు విశేషాభిషేకాలు, అర్చనలు జరిగాయి. కళ్యాణాల్లో భాగంగా 8కళలలోని 3వ కళ శ్రీధైర్యలక్ష్మీ నారాయణల కళ్యాణం కనులపండువగా జరిగింది. ఏ పని తలపెట్టిన ధైర్యం, శాసనాన్ని నింపి ఆ ధైర్యలక్ష్మీ కళ్యాణం ఒక విశేషం,



మహాహారతి, మంత్రపుష్పం అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు, భక్తులకు తీర్ధప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ జరిగింది. ఈసందర్భంగా ప్రధాన అర్చకులు మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం కుంకుమార్చనలు, పారాయణాలు విశేషంగా జరుగుతాయన్నారు. నిడుముక్కల గ్రామంలో ఉన్న శ్రీఅష్టలక్ష్మీ గోశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శంకరమఠం మార్చి 17వ తేది సోమవారం ఉదయం 10.20గంటలకు హంపీ పీఠాధీశ్వరులు శ్రీవిద్యారణ్య భారతీ స్వామిచే ప్రారంభించ బడుతుందన్నారు. భక్తులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గోమాత కృపకు పాత్రులై స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్, నరాల వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**గుంటూరు కల చ్చరల్, మార్చి 9, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో బ్రెయిన్ స్ట్రోక్ మరియు నరాలకు సంబంధించిన వ్యాదులపై జరిగిన ఆరోగ్గ అవగాహన సభలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ కె.నీరజ ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగించారు .ఈ బ్రెయిన్ స్ట్రోక్ వలన కుటుంబ పరిస్థితి ఆర్థికంగా





చితికిపోవడమే కాకుండా, కుటుంబ సభ్యులు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన వారు కూడా మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. మూతివంకర పోవడం ఒకవైపు చెయ్యి, కాలు తిమ్మిర్లు పడిపోవడం లాంటి లక్షణాలు గమనిస్తే వెంటనే దగ్గరల్లో ఫిజీషియన్ కానీ న్యూరాలజిస్ట్‌ను సంప్రదించాలన్నారు. సభ్యులు లేవనెత్తిన సందేహాలు నివృత్తిచేశారు. ఈ సందర్భంగా విశేషంగా వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ నీరజ ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆరోగ య్యసభకు టివి సాయిరామ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా విశ్రాంత టెలికం అధికారి వి.రామిరెడ్డి, వాణిజ్యవేత్త కె.కె.నాయుడు ఆరోగ్య విషయాలపై ప్రసంగించారు.

## విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న పరీక్షలు

**గుంటూరు కల్చరల్, మార్చి 9, ప్రభాతవార్త :** పరీక్షా ఫలితాలు తమ భవిష్యత్తును నిర్ణయిస్తాయన్న భావనవల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తద్వారా మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని అవగాహన సంస్థ సభ్యులు నిర్వహించిన చర్యా కార్యక్రమంలో పాలొ గ్నన్న విద్యావేత్తలు, మేధావులు అభిప్రాయపడ్డారు. చర్చలో ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ ఈ పరీక్షల కాలంలో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా పెద్ద సవాళ్ళను ఎదుర్కొంటు ఉంటాచని సమాజంలో ఉన్న పోటీ భావన, ఇంట్లో తల్లిదండ్రులు, స్కూల్లో టీచర్లు అధిక అంచనాలు వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తాయన్నారు. చర్చలో విశ్లేషకులు చంద్రయ్య, న్యాయవాది అవధానుల హరి, సీనియర్ అధ్యాపకులు సిహెచ్ సుబ్బారెడ్డి తదితరులు ప్రసంగించారు.

## ఘనంగా ముగిసిన సాగరమాత మహోత్సవాలు

**విజయపురిసౌత్, మార్చి 9 ప్రభాతవార్త:** మేరిమాత అనుగ్రహం భక్తులకు ఎల్లవేళలా ఉంటుందని గుంటూరు పీఠాధిపతులు డాక్టర్ చిన్నాబత్తిని భాగయ్య అన్నారు. మాచరన్ల మండలం విజయపురిసౌత్‌లో పుణ్యక్షేత్రమైన సాగరమాత ఆలయ మహోత్సవాలు ఆదివరం ఘనంగా ముగిశాయి. ఆలయ విచారణ గురువులు జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన





సమిష్టి దివ్యబలిపూజా కార్యక్రమా నికి భాగ్యయ్య హాజరయ్యారు. విజయపురి సౌత్‌కు చేరుకున్న పీఠాధిపతులకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి బాణాసంచా, బ్యాండ్ మేళాలతో ఆలయం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం పీఠాధిపతులు భాగ్యయ్య మాట్లాడుతూ పవిత్రమైన యేసుక్రీస్తును దీనభావంతో స్తుతించాలన్నారు. ఆధ్యాత్మిక ఆయుధాలైన ప్రార్థన, ప్రేమ, నీతి, కరుణ, దయ, క్షమాగుణం కలిగిన వ్యక్తులు దేవుని మార్గంలో నడిపిస్తారన్నారు. సాగరమాత మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు దేవుడు ఐశ్వర్య ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. సమిష్టి పూజా బలిలో పాల్గొన్న క్రైస్తవ భక్తులంతా సోదర ప్రేమతో మెలగాలని ఆకాంక్షించారు. కష్టాల నుంచి తప్పించుకోకుండా కష్టాలను అనుభవిస్తేనే మోక్షం లభిస్తుందని పేర్కొన్నారు. శత్రువును సైతం ప్రేమించాలని, తద్వారా మోక్షమార్గం లభిస్తుందన్నారు. ఈ వేడుకల్లో వివిధ జిల్లాల క్రైస్తవ గురువులు, కన్యాస్త్రీలు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

**పురవీధుల్లో రథోత్సవం :** సాగరమాత రథోత్సవం సాయంత్రం విజయపురిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. పురవీధుల్లో గురుపుంగవులు, క్రైస్తవ కన్యలు, ఆలయ పెద్దలు మరియమాత గీతాలు ఆలపిస్తూ ముందుకు సాగారు. ఊరేగింపు సందర్భంగా సాగరమాత దేవాలయం, అంబేద్కర్ సెంటర్, పార్కు సెంటర్ వద్ద భారీ బాణాసంచా కాల్చారు. విజయపురిసౌత్ వీధుల్లో సందడి కనిపించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఇఫ్తార్ విందులతో అతావుల్లా బాబా దర్బార్‌లో ఆధ్యాత్మిక శోభ

**ఎ కొండూరు, మార్చి 9, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె బాగ్దాద్‌లో రంజాన్ నెల సందర్భంగా ఉపవాస దీక్షాపారులకు ఇఫ్తార్ విందులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని మత సామరస్యం వెల్లివిరుస్తోంది. ఈ నెల 1న రంజాన్ చంద్రుడు దర్శనమివ్వడంతో 2 నుండి రంజాన్ ఉపవాసాలను ముస్లీం భక్తులు ప్రారంభించారు. ఈ నెల 2 నుండి కులమతాలకతీతంగా ముస్లీంలతో ఆత్మకు శాంతి చేకూరుస్తూ దీక్షాపరులకు సేవ చేయడం సేవ ద్వారానే మాధవుడిని దేవుడిని అల్లాని సేవించవచ్చని పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ ఆదివారం తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వాస్తుశిల్పి జాఫర్ సాదిఖ్ బొగ్గాది తాజ్ ఖాదర్ బాబు పాల్గొని సేవలందిస్తూ రోజా దీక్షాపరులకు అన్నదానం నిర్వహించడం గొప్ప పుణ్యకార్యంగా భావిస్తూ బాబా వారి సేవలో పరితపిస్తున్నారు.

## చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం రాత్రి నరసరావుపేట రోడ్‌లోని రోటరి కమ్యూనిటీ హాల్‌నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ ఎడిఎ పి మస్తానమ్మ, సర్వే ఆఫీసర్ గేరా భూలక్ష్మీ, డిప్యూటి తహసిల్దార్ ఎన్ అనురాధ, స్త్రీల ప్రసూతి వైద్యనిపుణులు డాక్టర్ సాహితి, సెర్చ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి దివ్యజ్యోతిలను సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ



సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నారు. మహిళా సాధికారత, మహిళా దినోత్సవం గురించి పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు రోటరి వ్యవస్థాపకులు పాల్‌హ్యారిస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆళ్ల వేమనరెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, టి వెంకటేశ్వరరావు, టి వెంకటనారాయణ, చిలుకూరి శ్రీనివాసరావు, కందిమళ్ల అంజిబాబు, ముత్తినేని వెంకటేశ్వర్లు, దండా లక్ష్మీనారాయణ, కాపు వెంకట్రావు, మానం శ్రీనివాసరావు, పరాంకుశం శ్రీనివాసరావు, హరిదాసుల శ్రీనివాస రావు, గోగినేని నాగేశ్వరరావు, పిన్నింటి రవిమోహన్, డాక్టర్ లింగా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**మంగళగిరి, మార్చి 9, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఆదివారం మంగళగిరి బైపాస్‌రోడ్డులోని ఆర్‌ఆర్‌ఆర్



కనె వ్షన్ హాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, మాజీ చేనేత ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షురాలు వావిలాల సరళాదేవి, పద్మశాల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పారేపల్లి విజయలక్ష్మీ ,రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న సంకారపు జయశ్రీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు, రాష్ట్రయువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్రకోఆర్డినేటర్ బ్రహ్మానంద శర్మ, రాష్ట్రట్రెజరర్ కన్నా మాస్టారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాదుగున్నల శ్రీను, కొల్లూరు హనుమంతరావు, శివరాం బాబాజీ, సోమరాజు, జిల్లా కోఆరి ్డనేటర్ కాగితాల స్వాతిగౌడ్, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఉడత శ్రీనివాసరావు, జాయింట సెక్రటరీ తిరువీధుల కిరణ , యువజన అధ్యక్షుడు ఆలా శివాజీ యాదవ్, గుంటూరు పట్టణ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర్, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి యనమల నర్సింహారావు, పట్టణ అధ్యక్షురాలు గొడ్డెలగల జయలక్ష్మీ, ఇసునూరి నగేష్, సుబ్బారావు మరియు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి బిసి సంక్షేమ సంఘం హితులు ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో రాణించిన మహిళా ప్రముఖులు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్స్ బి.చంద్రిక ,జి.సాయిరేవతి, ఎస్.కె.సాదియా అల్మాస్, నాగం జ్ఞాన దివ్య, డాక్టర్ సుస్మిత, ఎర్రబాలెం జెడ్పి స్కూల్ ప్రిన్సిపాల్ సుష్మ తదితరులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. అలానే మంగళగిరి టిడ్కో గృహాల వద్ద మహిళలచే ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలు నిర్వహించి అందులో విజేతలుగా నిలచిన వారికి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. అలానే 5గురు పేద మహిళలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన అందరికీ దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు.

## ముగిసిన గుడారాల పండుగ

**గుంటూరు విద్య, మార్చి 9, ప్రభాతవార్త :** హోసన్నా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 48వ గుడారాల పండుగ ఈనెల 6నుంచి 9వ తేది వరకు లేమల్లె లోని బ్రదర్‌హోసన్న దయాక్షేత్రంలో క్రైస్తవ విశ్వాసుల భక్తి ప్రపత్తుల మధ్య ఉత్సాహంగా జరిగింది. పండుగ చివరిరోజు ఉదయపు ఆరాధన 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు





జరిగింది. దైవజనులు పాస్టర రాజు, సీనియర్ పాస్టర్ జాన్ వెస్లీ హోసన్నా మినిస్ట్రీస్ అధ్యక్షులు అబ్రహం తదితర దైవజనుల ఆశీర్వచనాలు ఆశీర్వాదాల నడుమ 48వ గుడారాల పండుగ ముగిసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి కూడా క్రైస్తవ విశ్వాసులు, ప్రజలు పెద్దఎత్తున 4రోజులపాటు జరిగినపండుగ దైవసభల్లో పాల్గొని దేవుని ఆశీస్సులను అందుకున్నారు. పెదకూరపాడు శాసనసభ్యులు బాష్యం ప్రవీణ్, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిరాల మ్యాని తదితర ప్రజాప్రతినిధులు కూడా పండుగ వేడుకల్లో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దైవజనులు జాన్‌వెస్లీ రాజు, అబ్రహాం లు మాట్లాడుతూ 4రోజుల గుడారాల పండుగ అత్యంత ఉత్సాహంగా జరగడానికి ప్రభుత్వ విభాగాల అధికారులు సహాయ సహకారం మరువలే మన్నారు. వారందరికీ పేరుపేరునా హోసన్నా మిని ట్రిస్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు .ప్రతిరోజు క్రైస్తవ విశ్వాసులు బైబిల్ చదువుతూ వాక్య పఠనం చేయాలని, ఆధ్యాత్మికతను బలపరచుకోవాలని ప్రేమ విశ్వాసం సోదర భావంతో కలసి మెలిసి సమాజాభివృద్ధిలో పాలిభాగస్తులు కావాలని పేరొ ్కన్నారు. 48వ గుడారాల పండుగకు వచ్చిన వారందరికి దేవుని సన్నిధి తోడుగా ఉంటుందని ఆశీర్వాదాలు కలుగుతాయని పేర్కొన్నారు. గుడారాల పండుగల నూరంతలుగా ఫలించడానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ముఖ్యంగా హోసన్న మినిస్ట్రీస్ సేవకులు దైవజనులకు క్రైస్తవ విశ్వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ముఖ్యంగా హోసన్న మినిస్ట్రీస్ సేవకులు దైవజనులకు క్రైస్తవ విశ్వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. చివరి ముగింపు ప్రార్థనను పాస్టర్ రాజు చేసి దేవుడ్ని మహిమ పరిచారు. గుడారాల పండుగకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ముగింపు ప్రార్థనతో ఆశీర్వాదాలు అందించారు.

